పకడ్బందీగా ప్లాన్ వేస్తాడు

అతడికి చక్కటి అయిడియా వచ్చింది

లలిత ఈ సమయంలో ఇంటిలో ఉండవచ్చు ఊరు చివరగా విశాలమైన వాతావరణంలో నిర్మించబడిన మేడ అది దానికి ఎదురుగా కొద్ది దూరంలో కన్‌స్ట్రక్షన్ అవుతున్న మరో మేడ ఉంది

అక్కడికి చేరుకున్నాడు రంగనాధన్ ఆ కన్‌స్ట్రక్షన్ అవుతున్న మేడ ఎక్కాడు ఆ మేడలో నుండి చూస్తే సరిగ్గాలలిత డ్రాయింగ్ రూం కనిపిస్తోంది

సూట్‌కేస్ ఓపెన్ చేసి టెలిస్కోప్ రైఫిల్ అమర్చాడు డ్రాయింగ్ రూం వైపు గురిపెట్టి ఎదురు చూడసాగాడు

ఓ పది నిముషాలు గడిచాయి

ఆ గదిలోనికి లలిత వినోద్ వచ్చారు ఏదో ఘర్షణ పడుతున్నట్టు కనిపించింది

ఇదేమిటి ఈ సమయంలో ఎందుకొచ్చాడు వినోద్ తను ఓ గంటలో పని పూర్తి చేస్తానన్నానే ఇప్పుడు లలితని షూట్ చేయవచ్చా అనుమానంగా టెలిస్కోప్ రైఫిల్ ఫ్లస్ పాయింట్‌ని నెమ్మదిగా లలిత నుదుటి వైపు ఎడ్జెస్ట్ చేసాడు

ట్రిగ్గర్ నొక్కాడు

అంతే

ఊహించని ఓ సంఘటన జరిగిపోయింది క్షణంలో

* * *

లలిత డ్రాయింగ్ రూంలో

మూడు రోజుల క్రిందట నేను హైదరాబాద్ నుండి తిరిగివచ్చాను నీకు ఫోన్ చేశాను అది ఆ కిరణ్‌గాడు ఎత్తాడు అంటే ఇంకా ఆ కిరణ్‌గాడిని వదలలేదని అర్థం అయ్యింది నేను నీకు ఎన్నో వార్నింగ్‌లు ఇచ్చాను అయినా నీవు ఖాతరు చేయలేదు నా పరువుకు సంబంధించిన ఏ విషయాన్ని నేను తేలికగా వదలను కఠోరంగా చెప్పాడు వినోద్

నీవు ఎన్ని చెప్పు నేను ఆ కిరణ్‌ని వదలను పెళ్ళి కూడా చేసుకుంటాను ధైర్యంగా చెప్పింది లలిత

చేసుకుందువుగాని వాడి శవాన్ని వాడు చనిపోయి అరగంట అయ్యింది

కుప్పకూలిపోయింది లలిత లలిత ముఖంలో బాద చూసి కసిగా చెప్పాడు వినోద్–

తల్లితండ్రులు లేరని చిన్నతనం నుండి నిన్ను అల్లారుముద్దుగా పెంచాను కాని నీ ప్రవర్తన నాకు ఇష్టంలేదు మీ ఇద్దర్ని చంపడానికి ఓ కిరాయి హంతకుడిని ఏర్పాటు చేసాను కాసేపటిలో నువ్వూ చస్తావ్

ఆ మాటలు విన్న లలిత కంగారుపడింది వెంటనే ఈ సంగతి పోలీసులకు తెలియజేస్తాను అంటూ లేచి నిలబడింది

వినోద్‌లో ఆవేశం పెరిగింది

రాస్కెల్ అంటూ ముందుకు కదలి ఆమెను లాగి కొట్టాడు

కాని అలా కదలడమే అతడి ప్రాణాలకు తెచ్చింది

రంగనాదన్ గురిపెట్టబడిన ఫ్లస్ పాయింట్ దగ్గరకు అతడి వీపు వచ్చింది బుల్లెట్ దూసుకువచ్చి అతడి వీపులో దిగబడింది

మొదలు నరికిన చెట్టులా క్రింద పడిపోయాడు వినోద్

రంగనాదన్‌కి విషయం అర్ధమైంది వెంటనే క్రిందకు దిగి వినోద్ ఇంటి వైపు పరిగెత్తాడు

తలుపులు దబదబా బాదాడు

లోపల లలితకు అర్ధమైంది వినోద్ ఏర్పాటు చేసిన కిరాయి హంతకుడే వచ్చాడని

వినోద్ శవం దగ్గర నుండి హడావిడిగా పరిగెత్తి కిచెన్ రూంలోనికి పోయి తలుపు వేసుకుంది

రంగనాధన్‌లో ఆవేశం పెరిగిపోయింది తను ప్లాన్ చేసిన ఏ మర్డర్ ఇలా బెడిసికొట్టలేదు ఇప్పుడు లలితను అస్సలు వదలడానికి వీలులేదు సాక్షులు ఉండడానికి కుదరదు బలాన్నంతా ఉపయోగించి తలుపు బాది తోసేసాడు

లోపల కిచెన్ తలుపులు పడగొట్టాడు

లలిత కిచెన్ తలుపుల ప్రక్కనున్న మరో ద్వారం గుండా హాలులోకి ప్రవేశించింది

ఆమెను వెంటాడసాగాడు రంగనాదన్

మేడపైకి పరిగెత్తింది లలిత

పిస్టల్‌తో షూట్ చేశాడు తగలలేదు

పరుగు పరుగున మేడపైన గదిలోకి పోయింది గది తలుపులు వేసుకుంది ఆ గదిలో బీరువాలో వినోద్ పిస్తోలు ఉంది గబగబా పిస్తోలు అందుకుంది

తలుపుల వైపు గురిపెట్టి నిలబడింది

పరుగున మేడపైకి వచ్చాడు రంగనాధన్

బిగించిన తలుపులను శక్తిమేరా బాది క్రిందకు పడగొట్టాడు

ఎదురుగా పిస్తోలుతో లలిత

కె.వి.మధుసూదన రావు



దగ్గరకు రాకు వచ్చావా మరణం తప్పదు కేకవేసింది లలిత

వికటాట్టహాసం చేసి పిస్తోలును ఆమె గురిపెట్టాడు రంగనాధన్

ఆ క్షణంలో ఇరువురి పిస్తోళ్ళు ఒకేసారి పేలాయి

లలిత నేలకు ఒరిగిపోయింది

రంగనాధన్ గుండెల్లో దిగబడింది లలిత కాల్చిన బుల్లెట్ తను చంపిన ఎందరో మనుషుల రూపాలు కనిపించసాగాయి అతడికి తీలతీలగా

లలిత శవం నుండి దారాపాతంగా ప్రవహిస్తున్న రక్తంపై మొదలు నరికిన చెట్టులా పడ్డ ప్రొఫెషనల్ కిల్లర్ రంగనాదన్ అదే గది యిప్పుడు రెండు శవాల రక్తం పారి కలిసిపోతోం